చుక్కలు చూపిస్తున్న బంగారం ధరలు

విశాలాంధ్ర కొత్తూరు : రోజు. రోజుకు మార్కెట్లో బంగారం ధరలు ఆకాశంలో చుక్కలు చూపిస్తుంది. సరిగ్గా రెండేళ్ల క్రితం తులం బంగారం మార్కెట్ లో రూ. 73 వేలు ఉండేది.. ప్రస్తుతం తులం బంగారం రూ1లక్షా .37వేలకు చేరుకుంది. చిన్నారి పాపకు చెవి రింగులు కొనాలాన్నా కనీసం రూ. 30వేలుఉండాలి. ఇక పెళ్లిలో కొచ్చిన ఆడపిల్లకు బంగారు నగలు పెట్టాలంటే తల్లిదండ్రుల వద్ద సుమారు పది లక్షల రూపాయిల వరకు ఉండాల్సిందే. అమాంతంగా పెరిగిపోయిన బంగారం ధరలు చూసి ఆడపిల్లల లాబో దిబో అంటున్నారు ఇప్పుడే ఇలా వుంటే వచ్చే నూతన సంత్సర ప్రారంభానికి మార్కెట్లో తులం బంగారం రూ. 2లక్షల పలకడం ఖాయం అని బంగారం మార్కెట్ వర్గాల వారు అంటున్నారు

నిర్లక్ష్యం నీడన ఆఫ్ షోర్ రిజర్వాయర్

- పూర్తిస్థాయిలో నిధులు లేక నిలిచిపోతున్న పనులు
- సాగు, తాగు నీటి కోసం ఎదురుచూపులు..!

విశాలాంధ్ర-పలాస: శ్రీకాకుళం జిల్లాలో ఆఫ్ షోర్. రిజర్వాయర్ నిర్మాణ పనులకు గ్రహణం వీడటం లేదు. శంకుస్థాన జరిగే 17 ఏళు కావస్తున్నా అర కోర నిధులు కేటాయిస్తుండడంతో పనులు నిలిచిపో తున్నాయి. ఎన్నో ఏళ్లుగా రైతాంగం సాగు, ప్రజలు తాగు నీటి కోసం ఎదురుచూపులు చూస్తున్నారు. ఇక నిర్వాసితులు సైతం తమకు న్యాయం జరగలేదంటూ అవేదన వ్యక్తం చేస్తున్నారు. 2008 ఏప్రిల్ పలాస మండలం రేగులపాడు వద్ద రిజర్వాయర్ కు శంకుస్థాపన తరువాత జరిగిన బహిరంగ సభలో నాటి ముఖ్యమంత్రి దివంగత నేత వై.ఎస్.రాజశేఖరరెడ్డి ప్రసంగంలో, మరో ఏటా ఈ రజ్వయన్ నీటితో ఈ ప్రాంతం పచ్చదనంలో కళకళలాడుతుందని , నాలుగు మండలాలకు చెందిన రైతులు ఏడాదిలో రెండు పంటలు పండించుకోవచ్చుని, నేటి నుంచి రిజర్వాయర్ పనులు నిరంతరం కొనసాగుతాయని చెప్పారు. అయితే ఇది జరిగి 17 సంవత్సరాలు కావస్తున్న రిజర్వాయర్ పనులు ముందుకు సాగలేదు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అఫ్ షోర్ రీజర్వాయర్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని పలాస మాజీ ఎమ్మెల్యే గౌతు శివాజీ గడ్డం దీక్ష చేపట్టి ప్రభుత్వ యంత్రాంగాన్ని కదిలించారు. వెంటనే అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి సమస్యను తీసుకువెల్లి రూ.475 కోట్లు మంజూరు చేయించారు. అయినా పనులు నత్తనడకగానే సాగాయి. 2018 జులై నాటికి ఆఫ్ షోర్ నిర్మాణ పనులు పూర్తి చేసి 10 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తానని అప్పటి జిల్లా కలెక్టర్, వైసిపి ప్రభుత్వంలో మద్యం కేసు ముద్దాయి ధనుంజయ రెడ్డి ప్రకటించినా నేటికీ కార్యరూపం దాల్చలేదు.ఆ తరువాత రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ఏర్ప డిన రిజర్వాయర్ పనులకు గ్రహణం వీడలేదు. నత్త నకడగా నదుస్తున్న పనులు కూడా నిలిచిపోయా యి. రిజర్వాయర్ పనులకు వాడుతున్న వాహ నాలు, పనిముట్లు తుప్పు పట్టిపోయాయి. అప్ప టి రాష్ట్ర మత్స్య పశుసంవర్ధక శాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు కృషి ఫలితంగా ఆఫ్ షోర్ నిర్మాణానికి వైసీపీ పాలనలో సీఎం జగన్ రూ.828 కోట్లు రూపాయలు మంజూ రు చేశారని పనుల టెండర్లను సాయికృష్ణ ఎంటర్ ప్రైజస్ కు అప్పగించారని, త్వరలో పనులు ప్రారంభిస్తామని ఆయన ప్రకటించిన అది ప్రకటనలకే పరిమితమయ్యాయి. ఈలోగా ఎన్నికల రావడం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడడం మళ్లీ ఆఫ్ షోర్ కు ఆశలు చిగురించాయి. పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష రిజర్వాయర్ పనులు పూర్తి చేయాలని దృఢ సంకల్పంతో అడుగులు ముందుకు వేస్తున్నారు. ఎమ్మెల్యేగా విజయం సాధించిన వెంటనే ఆఫ్ సోర్ రిజర్వాయర్ కు నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లడం ప్రభుత్వం వెంటనే స్పందించి కొంత మేరకు నిధులు కేటాయించడంతో పనులు జరుగుతాయని రైతులు ఎదురుచూస్తున్నారు.

ఆఫ్ షోర్ రిజర్వాయర్ ఏమిటంటే...

పలాస, వజ్రపుకొత్తూరు, నందిగాం, మెళియాపుట్టి మండలాల రైతులకు సాగునీరు అలాగే పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీకి చెందిన ప్రజలకు తాగు నీరు. అందించేందుకు జలయజ్ఞం పథకంలో భాగంగా 127 కోట్లతో ఆఫ్ షోర్ నిర్మాణం చేపట్టేందుకు పలాస మండలం రేగులపాడు వద్ద 17 సంవత్సరాల క్రితం నాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి శంకుస్థాపన చేశారు. అయితే ఆయన హఠాన్మరణంతో రైతుల ఆశలు ఆవిరయ్యాయి. తర్వాత ముఖ్యమంత్రులు గా బాధ్యతలు చేపట్టిన రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డిలు అప్పటి జిల్లా పర్యటనలో రిజర్వాయర్ నిర్మాణం పూర్తి చేస్తామని ఇచ్చిన హామీలు గాలిలో కలిసిపోయాయి. ఇక పాదయాత్ర సమయంలో ఆఫ్ షోర్ పూర్తి చేస్తామని హామీ ఇచ్చిన వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా పదవి చేపట్టినా ఆఫ్ షోర్ పై దృష్టి సారించలేదు.సుమారు 25,600 ఎకరాలకు సాగునీరు అందించేందుకు ఈ రిజర్వాయర్ పనులకు ప్రభుత్వాలు పూర్తిస్థాయిలో నిధులు కేటాయించకపోవడంతో వసులు నత్త నడకగా సాగాయి. ఇప్పటి వరకు సుమారు రూ. 400 కోట్ల వరకు ఖర్చు చేశామని అధికారులు చెబుతున్నారు. ప్రాజెక్టుకు అవసరమైన భూములను రైతుల నుంచి సేకరించారు. అయితే ఇప్పటి వరకు తమకు సరైన న్యాయం జరగలేదని నిర్వాసితులు ఆరోపిస్తున్నారు. కొన్ని గ్రామాలు రిజర్వాయర్ గర్భంలో కలిసిపోయే పరిస్థితి ఉండటంతో వారికి పలాస, కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి కొసంగిపురం వద్ద ఇళ్లను నిర్మించారు. కానీ కొంత మంది ఇప్పటికీ గ్రామాలను విడిచి పెట్టలేదు. గతంలో నిర్మాణం చేపట్టిన ఇద్దరు కాంట్రాక్టర్లు నిధులు రాకపోవడంతో అర్ధాంతరంగా పనులు ఆపి చేతులెత్తేశారు. మొత్తం ప్రాజెక్టుకు 2476 ఎకరాల భూమి అవసరం ఉన్నప్పటికీ, 1,900 ఎకరాల భూమిని మాత్రమే రైతుల నుండి సేకరించి ప్రస్తుతం మరో కంపెనీకి అప్పగించినా పనులు జరగలేదు.

ఇది ప్రాజెక్ట్ పరిస్థితి..

మెళియాపుట్టి మండలం చాపర వద్ద మహేంద్రతనయ నదికి చేరే అదనపు వరద నీటిని ఆఫ్ షోర్ రిజర్వాయర్‌కు మళ్లిస్తారు. ఈ నీరు ఒడిశాలో డబార్ సింగ్ కొండ నుంచి వస్తోంది. దీనిని 14. కిలోమీటర్ల పొడవున కాలువ ద్వారా రేగులపాడు వరకు తరలిస్తారు. రేగులపాడు వద్ద 1,764 ఎకరాల విస్తీర్ణంలో 1.76 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యంతో రిజర్వాయర్ నిర్మించాల్సి ఉంది. రిజర్వాయర్ కోసం సేకరించాల్సిన భూమిలో 554 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. గతంలో రైతుల వద్ద భూసేకరణ కోసం రూ. 7.5 కోట్ల రూపాయలు కేటాయించారు. ఇప్పటికే రూ. 6.5 కోట్లు చెల్లించినట్లు అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం మెళియాపుట్టి మండలం జాడుపూడి, పలాస మండలం రేగులపాడు వద్ద అసంపూర్తిగా ట్రెంచెర్లు నిర్మించి వదిలేశారు.

ముంపు గ్రామాలు..

రిజర్వాయర్ నిర్మాణంలో రేగులపాడు, దాసుపురం చీపురుపల్లి శారదాపురం, చిన్న గురువూరు బడగాం. పెద్దగురువూరు. సవరలింగుపురం, మొగిలిపాడు. తూముకొండ, బంజీరు గ్రామాలు కొంత వరకు ముంపునకు గురవుతాయి.

ఆఫ్ షోర్ పై గ్రీవెన్స్ హాజరైన మాజీ మంత్రి శివాజీ

దశాబ్దాలుగా నత్త నడక నడుస్తున్న ఆఫ్ షోర్ నిర్మాణాన్ని వేగవంతం చేయాలని సోమవారం కలెక్టర్ గ్రీవెన్స్ లో మాజీమంత్రి గౌతు శివాజీ వినతి పత్రం అందజేశారు. ఈ రిజర్వాయర్ పై మూడు నియోజకవర్గాల రైతాంగం ఆధారపడి ఉన్నారని చాలా ప్రాధాన్యత కలిగిన ప్రాజెక్ట్ అయినందున ఆఫ్ షోర్ ను వీలైనంత త్వరగా పూర్తి చేయుటకు నిర్మాణాలు వేగవంతం చేయాలని కోరారు. అలాగే పలాస నియోజకవర్గంలో హుద్ హుద్ తుఫాన్ సమయంలో ప్రజల కొరకు నిర్మాణం చేపట్టిన హుదూద్ ఇల్లు వీలైనంత తొందరగా లబ్ధిదారులకు అందజేయాలని కలెక్టర్ కు విన్నవించారు. తిత్లి తుఫాన్ సమయంలో హెరిటేజ్ వారు నిర్మిస్తామన్న ఇళ్ల నిర్మాణాలు ప్రక్రియ ఎంతవరకు వచ్చిందనే విషయాలపై కలెక్టర్ దృష్టికి మాజీ మంత్రి గౌతు శివాజీ తీసుకువెళ్లారు.

ప్రమాద సమయాల్లో తీసుకోవలసిన చర్యలపై అవగాహన

విశాలాంధ్ర-టెక్కలి: మండలంలోని స్థానిక ఐతమ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం విద్యార్థుల కోసం ప్రమాద సమయాల్లో తీసుకోవలసిన జాగ్రత్తలు అనే అంశంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వైద్యులు సమన్వయం చేయగా విద్యార్థులకు అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవలసిన తక్షణ చర్యలపై వివరించారు. జీఐఐ వైజాగ్ చాప్ట ర్‌కి చెందిన డాక్టర్ శ్రావణి ప్రధానంగా పాల్గొని, ప్రమాదా లు జరిగే సమయంలో గుండె ఆగిపోయిన పరిస్థితుల్లో సీపీఆర్ చేయడం, గాయపడిన వారికి ప్రథమ చికిత్స అందించే పద్ధతులు వంటి అంశాలను ప్రత్యక్ష ప్రదర్శనల ద్వారా విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వివి. నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను పెంచడంతో పాటు, అత్యవసర సమయాల్లో సహాయకుడిగా నిలిచే నైపుణ్యాలను పెంపొందిస్తాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ తోపాటు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎఎస్. శ్రీనివాసరావు, అసోసియేట్ డీన్ ఇండస్ట్రియల్ రిలేషన్స్ బి. రాజేష్ పాల్గొని శిక్షణ ఇచ్చిన వైద్యులకు అభినందనలు తెలియజేసి మెమెంటోలు అందజేశారు.

ఆపదలో ఉన్నవారికి... నేనున్నానంటూ భరోసా

- ప్రముఖ వైద్యులు డాక్టర్ సిపాన శీను బాబు.

విశాలాంధ్ర-టెక్కలి: ఆపదలో ఉన్న వారికి భరోసానిచ్చే వైద్యులు నేనున్నానంటూ అనే హామీతో అండగా నిలుస్తున్నారు. వైద్యుత్తులో ఒక మనసున్న వ్యక్తి ప్రముఖ వైద్యులు డాక్టర్ సిపాన శీను బాబు భరోసా కల్పించడంలో ఆయన ఒక బ్రాండ్ అంబాసిడర్ అని స్థానికులు అంటున్నారు. వైద్యరంగంలో పేద ప్రజలకు సేవలు అందించడమే కా కుండా ఎవ్వరైనా ఆపదలో ఉన్నారని తెలిస్తే వారికి ఆర్థిక సహాయం చేస్తూ ఒక భరోసా కల్పిస్తారు. ఆయన దగ్గరికి ఎవరై నా సహాయం కోసం వెళితే తప్పనిసరిగా వారికి సహాయం చేస్తూ భరోసా కల్పిస్తూ ధైర్యాన్ని కల్పించి ఆదుకుంటున్నారు. ఆయన సహాయం ఎడమ చేతితో అందిస్తే కుడి చేతికి కూడా తెలియనంత రహస్యంగా సేవలు అందిస్తారని స్థానికులు అంటున్నారు. అందులోనే భాగంగా ఏలూరులో జరగబోయే జూనియర్ స్టేట్ మీట్ కి వెళ్ళబోతున్న క్రీడాకారులకు మంగళవారం ఉదయం ఖర్చులకు నిమిత్తం ఆయన చేతులు మీదగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఇలాంటి ఆర్థిక సహాయాలు మరెన్నో చేస్తూ పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోవాలని వారి స్నేహితులు స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

'గ్రామీణ రహదారి'పై కదిలిన యంత్రాంగం

విశాలాంధ్ర-సోంపేట:కవిటి మండలం ఎర్రగోవిందపుట్టుగ నుంచి గోవిందపుట్టుగ మీదుగా దూగానపుట్టుగ వెళ్లే అతి ప్రధానమైన రహదారి ఎన్నో ఏళ్లుగా నేతలు, అధికారుల నిర్లక్ష్యానికి గురై అడుగడుగునా గోతులతో ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తున్న నేపథ్యంలో ఈ నెల 17న విశాలాంధ్ర పత్రికలో ప్రచురితమైన గ్రామీణ రహదారిపై నేతల నిర్లక్ష్యం అనే శీర్షికతో రాసిన కథనంపై ఇంజనీరింగ్ యంత్రాంగం స్పందించింది. పంచాయతీరాజ్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ కె.వీరన్ననాయుడు ఈ కథనాన్ని పరిశీలించి వెంటనే తదుపరి చర్యలు తీసుకోవాలని టెక్కలి డివిజన్ పంచాయతీరాజ్ ఇంజనీర్‌కు లేఖ రాశారు. సమాచారం నిమిత్తం లేఖ ప్రతులను జిల్లా రెవెన్యూ అధికారికి అలాగే జిల్లా ప్రజా సంబంధాల అధికారికి కూడా పంపించారు. రహదారి పరిస్థితి, రహదారిపై ఆధారపడిన గ్రామా లు, రహదారి అభివృద్ధికి తీసుకోవల్సిన జాగ్రత్తలు గురించి వెంటనే తగు నివేదిక సమర్పించాలని కోరారు.

ఎయిడ్స్ పై అవగాహన

విశాలాంధ్ర-పలాస: పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నివారణ సంస్థ ఆదేశాల మేరకు మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సహకారంతో వైసీటీ ట్రూ కుర్స్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ఇంటెన్సిఫైడ్ ఐ ఈ సి కాంపెయిన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు మేనేజర్ ఎం. మాధవరావు ప్రచార మార్గాల ద్వారా నివారణ చర్యల గురించి, ఐ ఈ సి ద్వారా హెచ్ఐవి ఎయిడ్స్ కోసం అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపల్ కె.నరసింహమూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు కొండల మధుబాబు, తమ్మినాన పాపారావు, వైసీటీ ట్రక్కర్స్ సిబ్బంది, కాలేజీ అధ్యాపకులు పాల్గొన్నారు.

న్యాయవాది నందగోపాల్ మృతి

విశాలాంధ్ర-పలాస: పలాస మండలం గోపాలపురం గ్రామానికి చెందిన న్యాయవాది దానేటి నందగోపాల్(55) మంగళవారం గుండెపోటుతో మృతి చెందారు. ఈయన గత 30 ఏళ్లుగా సొంపేట, పలాస కోర్టులో న్యాయవాదిగా కొనసాగుతూ పలు కేసు లు పరిష్కరించారు. హైకోర్టు ఆదేశాల మేరకు కోర్టు ఆవరణలో పనివేళల అనంతరం పలాస జూనియర్ సివిల్ జడ్జి యు.మాధురి అధ్యక్షతన న్యాయవాదులు కొద్ది సేపు మౌనం పాటించి ఆయనకు నివాళులు అర్పించి వారి కుటుంభానికి ప్రగాఢ సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి యు.మాధురి మాట్లాడుతూ నందగోపాల్ బార్ అసోషియేషన్ సభ్యులుగా ఉండి అందరితో కలసిమెలిసి పనిచేశారని, ఆయన మృతి చెందడం విచారకమన్నారు. ఈ కార్యక్రమంలో పలాస బార్ అసోషియేషన్ అధ్యక్షులు ఫైయాజ్ అహ్మద్ (గని), కార్యదర్శి బెండి కాళిదాస్, కోశాధికారి వి.రవి, లైబ్రేరియన్ కోత రజనీకుమార్, న్యాయవాదులు పి.రాజారత్నం నాయుడు, కర్రి శేషగిరి, హేమకుమార్, తాండ్ర మురళి, కె.దేవరాజు, జి.ప్రభాకర్, అంది. రామక్రిష్ణ, పిండి. వెంకటరమణ, రవికుమార్ పట్నాయక్, పొలాకి నారాయణ, చిట్టిబాబు, శ్రీనివాస్, సుధారాణి, దివ్య మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసా ఆర్థిక సహాయానికి నోచుకోని గిరిజన మహిళ



విశాలాంధ్ర-మందస: మండలం హంసరాలి పంచాయతీ టుబ్బూరు గ్రామానికి చెందిన గిరిజన మహిళ యాజక రమణమ్మకు రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం అమలు చేస్తున్న రైతు భరోసా పథకం కింద ఆర్థిక సహాయం అందక పోవడంతో ఆమె ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా పథకం కింద ప్రతి ఏడాది ఆర్థిక సహాయం మంజూరు అవుతుందని గత వైసిపి ప్రభుత్వ పాలనలో రైతు భరోసా పథకం కింద ఆర్థిక సహాయం అందిందని ఆమె తెలిపారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రైతు భరోసా పథకం కింద ఆర్థిక సహాయం ప్రభుత్వ పరంగా అందలేదని ఆమె తెలిపారు. ఇటీవల రైతులకు ఒక్కొక్కరికి 5000 రూపాయలు చొప్పున రైతు భరోసా పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం బ్యాంక్ అకౌంట్లకు జమ చేసిందని తనకు మాత్రం ఇంత వరకు ఆర్థిక సహాయం అందలేదని ఆమె తెలిపారు. తమ పంచాయతీ పరిధిలో ఉన్న నర్సింగపురం గ్రామ సచివాలయానికి వెళ్లి తనకు జరిగిన అన్యాయంపై ఫిర్యాదు చేసిన ప్రయోజనం కనిపించలేదని ఆమె వాపోయారు. వ్యవసాయ శాఖ వారికి ఈ విషయంపై చెప్పినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు తనకు జరిగిన అన్యాయంపై ఉన్నతాధికారులు స్పందించి న్యాయం చేయాలని ఆమె కోరారు.

ఘనంగా అమ్మవారి ఊరేగింపు

విశాలాంధ్ర-కవిటి: కవిటి మండలం జగతి గ్రామ దేవత మర్ల పోలమ్మ అమ్మవారికి సోమవారం అర్ధరాత్రి గ్రామంలోనికి మేళతాళాలు, బాణసంఛ, కాగడాలతో అమ్మవారికి గ్రామంలోని ఆహ్వానించారు. అనంతరం గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. ఇందులో గ్రామ పెద్దలు, యువకులు,మహిళలు భారీగా పాల్గొన్నారు. 9రోజుల పాటు గ్రామంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయనున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు.

పుట్టుగ పాఠశాలలో ముందస్తు దసరా ఉత్సవాలు

విశాలాంధ్ర-కవిటి: కవిటి మండలం పెద్ద ఎర్రగోవిందపుట్టుగ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ముందస్తు దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. హెచ్ఎం దేవదాస్ ఆధ్వర్యంలో విద్యార్థులచే మహిషాషుర మర్ధిని వేషధారణతో విద్యార్థులు అందరినీ ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ పండుగల ఆవశ్యకతను విద్యార్థులకు తెలియజేసేందుకు సందర్భోచితంగా ఇలాంటి వేసదానాల చేపట్టి పండగ విశేషాలను విద్యార్థులకు తెలియజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మేనక,ఎస్ఎంసీ వైస్ చైర్మన్ కిరోమణి, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కవిటిలో స్వస్త్ నారి-స్వశక్తి పరివార్ కార్యక్రమం

విశాలాంధ్ర-కవిటి: కవిటి మండల కేంద్రమైన ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి ఆవరణంలో స్వస్త్ నారి.. స్వశక్తి పరివార్ కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ బాలక సురేష్ కుమార్ మాట్లాడుతూ స్వస్త్ నారి.. స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం మహిళల ఆరోగ్య పరి రక్షణకు ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. ఈ పథకం ద్వారా మహిళలు వివిధ రకాల స్క్రీనింగ్ టెస్టులు చేయించుకోవచ్చని తెలిపారు. అవసరమైన వారికి తగిన వైద్య సదుపాయాలు అందిస్తామని అన్నారు.ఈ సందర్భంగా రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హేమలత, డాక్టర్ వి. వాణి, డాక్టర్ నిర్మలకుమార్, డాక్టర్ రమ్య, డాక్టర్ నాగశ్రీ రేఖ, స్థానిక సర్పంచ్ పూడి లక్ష్మణరావు, మండల కో ఆప్షన్ సభ్యులు పాండవ చంద్రశేఖర్, కూటమి నాయకులు బెండాళం తిరుమలకుమార్, ఆరంగి మధు, త్రివిక్రమరావు, వజ్జ రంగారావు, గిరిబాబు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే గ్రామాలభివృద్ధి

విశాలాంధ్ర-కవిటి: కూటమి ప్రభుత్వంతోనే గ్రామాలభివృద్ధి జరుగుతున్నాయని టీడీపీ మండల అధ్య క్షులు పొందల. కృష్ణారావు అన్నారు. ఈ మేరకు మంగళవారం ఉపాధి హామీ పథకం నిధులు రూ. కోటి తో వరక పంచాయతీ నర్తుపుట్టుగ నుంచి తలగానపుట్టుగ వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టిరోడ్లు సీసీ రోడ్లుగా మార్చడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో పీఏసీఎస్ అధ్యక్షులు బాసుదేవు ప్రధాన్, కాలింగ కార్పొరేషన్ డైరెక్టర్ బార్ల చిన బాబు, జెడ్ఆర్యుసిసి సభ్యులు శ్రీనివాస రౌళో, సీపాన వెంకటరమణ, రాజు, కేశవరావు, ప్రసాద్, మహేష్, శ్రీను,గ్రామస్తులు పాల్గొన్నారు.

పీ-4 సర్వేను వేగవంతం చేయాలి

విశాలాంధ్ర-కవిటి: గ్రామాల్లో జరుగుతున్న పీ-4 సర్వేను వేగవంతం చేసి ఈ నెల 30వ తేదీ నాటికి పూర్తి చేయా లని ఎంపీడీవో ఎల్ త్రినాథ్ అన్నారు. ఈ మేరకు మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో కార్యదర్శులు, డిజిటల్ సహాయకులు, సచివాలయ సిబ్బందికి దానిపై శిక్షణ కార్యక్రమం నిర్వహించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యం ప్రకారం నిరుపేదలకు దత్తత తీసుకుని వారిని పేదరికం నుంచి విముక్తి చేసేలా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. దీనిపై డెప్యూటీ ఎంపీడీవో వరప్రసా దరావు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వాయిద్య పరికరాలు పంపిణీ

విశాలాంధ్ర-మెలియాపుట్టి: కొత్తూరు వెలుగు అసోసియే షన్ వారి అధ్వర్యంలో డప్పు కళాకారులకు వాయిద్య పరికరాలు పంపిణీ చేయడం జరిగిందని వెలుగు అసోసి యేషన్ ఏసిఓ నాగరాజు తెలిపారు. మెలియాపూట్టి మండలం కేరసింగి పంచాయతీ పరిధిలో గల డబారు గ్రా మంలో మంగళవారం ఆదివాసీ వాయిద్య పరికరాలైన 2 దంకాలు, 2తుడుములు, 2 సన్నాయిలు పంపిణి చేయ డం జరిగిందన్నారు. ఆదివాసీల సంప్రదాయం, పండగలు, పూజలు నిర్వహించే సమయంలో అనధి కాలంగా వారు వాటిని వాడేవారని ప్రస్తుతం ఆర్థికంగా వెనుక పడడంతో వాటిని ఉపయోగించడం లేదని వెలుగు అసోసియేషన్ వారు గుర్తించి మరల వాటిని ఆదివాసీ సంప్రదాయ పూజాది ఇతర కార్యక్ర మాలకు ఉపయోగించి ఆదివాసీ సంప్రదాయం పున రుద్దరణ చేసి వాటిని ఉపయోగం లోకి తేవాలని ఉద్దేశంతో వారికి 12000 రూపాయలు ఆర్థిక సహా యం చేయడం జరిగిందిని తెలిపారు. ఈ పరికరాల పంపిణీ పంపిణీ కార్యక్రమంలో వెలుగు అసోసి యేషన్ ఏ సి ఓ నాగరాజు, సి సి రంగారావు, మొబైలిజర్స్, కళ్యాణి, హరిచంద్రరావు, పాల్గొన్నారు.

కొత్తమ్మతల్లిని దర్శించుకున్న బీజేపీ నేతలు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: కోటబొమ్మాళి లో బీ.జే.పీ నాయకులు తో కలిసి కొత్తమ్మ తల్లి 100 సంవత్సరాల వేడుకలలో పాల్గొన్న శ్రీకాకుళం జిల్లా బీజేపీ అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు, రాష్ట్ర అధికార ప్రతినిధి పూడి తిరుపతిరావు. ఈ కార్యక్రమం లో టెక్కలి నియోజకవర్గం బీజేపీ నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు నడుపూరి లక్ష్మీనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు బైరి అప్పారావు, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ బడే తాతారావు, బీ.జే.వై.ఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దుపానా రాజకుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు మెట్ట తిరుమలరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు గుణ మీనాకుమార్, టెక్కలి మండల అధ్యక్షులు జర్జన రాంజీ, శ్రీను, గొల్లంగి అసిరినాయుడు, పరమేష్ పాల్గొన్నారు.

ఎచ్చెర్ల ఎమ్మెల్యేపై తప్పుడు పత్రిక ప్రకటనలు మానుకోవాలి

- రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ రాము

విశాలాంధ్ర-రణస్థలం: ఎచ్చెర్ల శాసనసభ్యులు నడుకుదుటి ఈశ్వరరావు ఎన్.ఈ.ఆర్ పై కొన్ని పత్రిక యాజమాన్యాలు రాస్తున్న తప్పుడు కథనాలను మానుకోవాలని రాష్ట్ర రజక కార్పొరేషన్ గురజాపు రా ము తీవ్రంగా ఖండించారు. మంగళవారం మండ ల కేంద్రంలో స్థానిక విలేకరులతో ఆయన మాట్లా డు తూ ఇటీవల కొన్ని పత్రికలు కొన్ని ఎలక్ట్రానిక్ మీడియా లో ఎచ్చెర్ల నియోజకవర్గం శాసనసభ్యులు నడు కు దుటి ఈశ్వరరావు ఎన్ ఈ ఆర్ పై వస్తున్న తప్పుడు కథనాలను మానుకోవాలని వాస్తవాలను రాసి ప్రజలు మన్ననలను పొందాలని కోరారు. ఈశ్వర్ రావు ఎమ్మెల్యే అయిన తర్వాత ఎచ్చెర్ల నియోజ కవర్గం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. రోజు ప్రజల మధ్య ఉండి ప్రజా సమస్యలు తీర్చడంలో ముందున్న ఏకైక ఎమ్మెల్యే ఎన్ ఈ ఆర్ అని కొనియాడారు. గత పాలకులు అభివృద్ధి చేయ కపోవడం వలన వారిని ప్రజలు ఇంటికి పంపారని పత్రిక యాజమాన్యాలు తెలుసుకోవాలన్నారు. వాస్తవాలు మరచి తప్పుడు కథనాలు రాయడం వల్ల పత్రిక ఎలక్ట్రాన్ మీడియాపై ప్రజలకు నమ్మకం పోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రజక సాధికార కమిటీ సభ్యులు సోపేటి రామారావు, ధర్మవరపు శంకర్, జొన్నాడ భాస్క ర్, ధమర్సింగ్, మహాలక్ష్ము, మురపాక అప్పన్న, శ్రీను, ప్రసాద్, పాపారావు, రామారావు ఉన్నారు.

తప్పుడు కేసులు కొట్టివేత

విశాలాంధ్ర కొత్తూరు గత ప్రభుత్వం వైకాపా అధికారంలో ఉన్నప్పుడు కొత్తూరు మండలంలో మాతల గ్రామంలో గత వైకాపా ప్రభుత్వంలో కక్ష సాధింపులో చర్యలో భాగంగా మాతలో 2019 నవంబర్ 25న 'సీఎం డౌన్ సీఎం డోన్ అనే నిధులు' చేసిన మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ మూర్తి, తేదేపా రాష్ట్ర కార్యదర్శి కలమట సాగర్‌తో పాటు 19 మందిపై అక్రమ కేసులు పెట్టడం జరిగింది. నేడు చివరి వాయిదాకు కోర్టు హాజరు కాగా మంగళవారం కోర్టు కేసు కొట్టివేస్తు తీర్పు ఇచ్చింది. అనంతరం టీడీపీ నాయకులు గతంలో తమపై తప్పుడు కేసులు పెట్టారని నేడు కోర్టు వాటిని కొట్టి వేసినట్టు వేయడం జరిగిందిని మీడియకు తెలియజేశారు

అజమాయిషి ఐదుగురు... అభివృద్ధికి ఎవరు రారు

- కనీస వసతులు కరువు
- నిరాదరణకు గురైన టి జి నగర్
- కనీస మౌలిక వసతులు కల్పించండి
- స్మశాన వాటిక ఏర్పాటు చేయండి
- ఎమ్మెల్యేలను వేడుకున్న కాలనీ వాసులు

శ్రీకాకుళం ఎంపీ ఐదుగురు పాలకులు నడుమ అభివృద్ధికి నోచుకోకుండా కొట్టుమిట్టాడుతున్న తోలాపి గోవిందరావు నగర్ కాలనీ. కనీస వసతులు కరువు... మున్సిపాలిటీ పరిధిలో పన్నులు చెల్లిస్తున్నప్పటికీ కనీస మౌలిక వసతులకు నోచుకోలేదు అని లక్ష్మీ అనే వృద్ధురాలు వాపోయింది. 350 కుటుంబాల నివాసముంటున్న 6 బోర్లు మాత్రమే ఉన్నాయని, అందులో మూడు పూర్తిగా పాడైపోయాయని తెలిపారు. గ్రామంలో స్మశాన వాటిక లేకపోవడంతో ఇటీవల మృతి చెందిన వారిని 12 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆముదాలవలస పెద్ద చెరువు స్మశానా నికి తీసుకు వెళ్ళవలసి వచ్చిందని జీ రూపవతి అన్నారు.

విశాలాంధ్ర-ఆమదాలవలస: ఆ కాలనీకి పాలకులు ఐదుగురు అక్కడ వారిపై అజమాయిషి కూడా ఐదు గురియా చేస్తారు. 350 కుటుంబాలు ఉన్న ఒక కాలనీ వాసులని అజమాయిషి చేసే పాలకులు అభివృద్ధి చేసేందుకు ఏ ఒక్కరూ కానరాకపోవటం ఆ కాలనీ వాసులు చేసుకున్న దురదృష్టం. 2006 నుంచి 2012 వరకు మూడు విడతలుగా ఇందిరమ్మ ఇల్లు 550 మంజూరయ్యాయి. నేటికీ నిర్మాణంలోనే సుమారు 200 ఇల్లు ఉన్నాయి. ఆముదాలవలస మున్సిపాలిటీ పరిధిలోని ఐదవ వార్డ్ సొట్ట వాని పేట, తొలాపి గోవిందరావు నగర్ కాలనీ(టి జి ఆర్ కాలనీ) నిర్మాణాలు చేపట్టి నేటికీ 20 ఏళ్ల గడుస్తుంది. నిర్మా ణమైన ఇళ్లల్లో 15 ఏళ్ల నుంచి నివాసముంటున్నారు. ఎన్నికల ముందు వచ్చిన నాయకులు ఊదరగొట్టను ఉపన్యాసాలు అందిం చడమే తప్ప అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ చైర్మన్, స్థానిక కౌన్సిలర్, శ్రీకాకుళం ఆముదాలవలస ఎమ్మెల్యేలు, రోడ్లు గాని కాలవలు గాని లేకపోవటం ప్రధానంగా విద్యుత్తు దీపాలు లేకపోవడంతో చీకటి పడితే విష సర్పాలతో ఇబ్బందులు ఎదుర్కో వాల్సి వస్తుందని అక్కడ వాసులు ఆవేదన చెందారు. గ్రామం పై అజమాయిషి చేసేందుకు పాలకులు ఐదు రకాలుగా చెబుతుం టారని కాలనీ అభివృద్ధికి మాత్రం ఏ ఒక్కరు సహకరించడం లేదన్నారు. కనీస మౌలిక వసతులైన తాగునీరు, రోడ్లు, కాలవలు, విద్యుత్ సౌకర్యం, స్మశాన వాటిక ఏర్పాటు చేయాలని ఇందుకు సంబంధించి జిల్లా కలెక్టర్కు గతంలో ఫిర్యాదు చేశామని స్థానికంగా కొందరు అధికారులు వచ్చి కొద్ది రోజుల్లో అన్ని చేస్తామని హామీ ఇచ్చి వెళ్లిపోయారని వసంత రాజు, వీర్రాజు లు తెలిపారు.

శివారు వార్డు కావడం శాపమా... మున్సిపాలిటీకి చివరి వార్డు కావడం ఎమ్మెల్యే వచ్చేసరికి శ్రీకాకుళం నియోజకవర్గ కావడం అన్నింటికీ చివరు ఉండటంతో కనీస అభివృ ద్ధికి నోచుకోవటం లేదు. ప్రస్తుత అంచనాలు లెక్కల ప్రకారం 44 వేల జనాభా 23 వార్డుల్లో ఉంటే, ఐదవ వార్డు లో 2300 మంది జనాభా ఉన్నారు. 1730 ఓట్లు ఉన్నప్పటికీ కనీసం ఎటువంటి అభివృ ద్ధికి నోచుకోలేదని ఓట్లు నాడు కనిపించే మేము తరువాత నాయ కులకి కనుమరుగవుతున్నామని ఆవేదన చెందుతున్నారు. అసెంబ్లీ శ్రీకాకుళం మున్సిపాలిటీ ఆముదాలవలస ఇలా ఐదుగురు పాలకొ ల్లు నడుమ అభివృద్ధికి నోచుకోకపోవడం శివారు వార్డులుగా మా దురదృష్టమని అంటున్నారు. ఎమ్మెల్యేలు మీ పర్యటనల సంద ర్భంగా ఇచ్చిన హామీల్లో కనీసం 10 శాతం అయినా అమలు చేస్తే మా వార్డు అభివృద్ధి చెందుతుందని ముక్తకంఠంతో చెబుతున్నారు. వారానికి ఒకరోజు టాంకర్ వస్తుందని 15 ఏళ్లుగా ఇదే పరిస్థితి కొనసాగుతుందని తెలిపారు. మంగళవారం కాలనీవాసులందరూ మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేసేందుకు సిద్ధమయ్యారు. విషయం తెలుసుకున్న అధికారులు గ్రామం నుంచి ఏ ఒక్కరిని బయటకు రానివికుండా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో అక్కడికి చేరిన మీడియా ప్రతినిధులతో వారి ఆవేదనను వెల్లబుచ్చారు.

28 ఏళ్లగా పని చేసే వాళ్ళని ఎలా తొలగించారు..?

- ఉద్యోగుల పక్షాన మండలిలో మాట్లాడిన నర్తు రామారావు

విశాలాంధ్ర-కవిటి: సుమారు 28 సంవత్సరాలుగా ఉద్దానం తాగునీటి పథకంలో పనిచేస్తున్న కార్మికుల తొలగింపు పై స్థానిక సంస్థల శాసన మండల సభ్యులు నర్తు రామారావు శాసనమండలి, మీడియా పాయింట్ వేదికగా మంగళవారం గళం విప్పారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటునకు ముందు ఎన్నికల ప్రచారంలో ఉద్యోగాలు కల్పిస్తామని నిరుద్యోగులకు వలవేసి.. అధికారంలోకి వచ్చాక ఏళ్ల తరబడి పని చేస్తున్న వాళ్ళని తొలగించేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం అమలు చేసిన నవరత్నాలతో పాటు మరో 143 హామీలను ఇచ్చి, సూపర్ సిక్స్ మాయతో ఆంధ్ర రాష్ట్ర ప్రజలను మోసం చేశారని అన్నారు. నిరుద్యోగులకు నెలనెలా ఉద్యోగ భృతి కల్పిస్తామని లోకేష్ ఇచ్చిన హామీని గుర్తు చేశారు. నూతనంగా ఉద్యోగాలను ఏర్పాటు చేయడం మాట పక్కన పెడితే.. దశాబ్దాలుగా పనిచేస్తున్న వాళ్ళని ఒక మెసేజ్తో రాత్రికి రాత్రి తొలగించడం దేశంలో ఈ కూటమి ప్రభుత్వానికి చెల్లిందని ఎద్దేవా చేశారు. 104 కుటుంబాలు ఆ ఒక్క మెసేజ్తో రోడ్డును పడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు.చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్న వారికి, ఆర్థిక భద్రత కోసం జీతాలు పెంచాల్సింది పోయి,ఉద్యోగాలు పీకేయడం హాస్యాస్పదమన్నారు. తొలగించిన ఆ ఉద్యోగులను ఉన్నపలంగా విధుల్లోకి తీసుకునే విధంగా ఆదేశాలు ప్రభుత్వం ఇవ్వాలని సూచన చేశారు. అంతేకాకుండా, వారికి ఉద్యోగ భద్రతతో పాటు కనీసం రూ .18 వేలు వేతనం అందించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.మానవ వనరుల శాఖ మంత్రి లోకేష్ సభలో ఉంటుండగానే, అవాకులు చవాకులు పేల్చారు.సమస్యను ప్రస్తావిస్తున్నంత సేపు లోకేష్ ఆ ఇష్యూ పైన దృష్టి సారించారు.ఇదేనా మీ అనుభవజ్ఞమైన పాలన అని ప్రశ్నించారు.గొప్ప విజన్ ఉన్న నాయకునిగా కూటమి ప్రభుత్వంలో ఉన్నవాళ్లు ముఖ్యమంత్రి గురించి చెబుతున్నారు. దశాబ్దాల కాలంగా ఉద్యోగం చేస్తున్నటువంటి కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయడం విజినరీ యా.. లేక, ఆ ఉద్యోగులను విధుల నుంచి తొలగించి.. వారిని, వారి కుటుంబాలను రోడ్ల మీదకు ఈడ్చేయడం ముందు చూపు లక్షణాలు ఉన్న నాయకత్వమా అంటూ సూటిగా ప్రశ్నించారు. ఉద్యోగాలు కోల్పోయి 45 రోజులుగా ఆందోళనలు, నిరసనలు వ్యక్తం చేస్తున్న ఆ కార్మికులకు ప్రభుత్వం ఏమి చేసిందో తెలపాలని కోరారు. జిల్లాలో పదిమంది ఎమ్మెల్యేలు, ఒక ప్రభుత్వ విప్, రాష్ట్ర, కేంద్ర మంత్రి ఉండి ఆ 104 మంది కార్మికులకు ఉద్యోగ కల్పన చేయలేరా అని ప్రశ్నించారు. ఆర్డబ్ల్యూఎస్ స్కీం లో ఉన్న వారిని తీసుకువెళ్లి, మెగా సంస్థలో విలీనం చేసి నాలుగు నెలల్లోనే వారిని విధుల్లో నుంచి తొలగించడం అన్యాయమని,ఆ కార్మికుల తరఫున వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని వివరించారు.

ఉద్దానం కార్మికుల తరఫున వైకాపా లీగల్ పోరాటం...

28 సంవత్సరాలుగా ఉద్దానం ప్రాజెక్టులో విధులు నిర్వహిస్తున్న కార్మికులకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఆ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి పార్టీ నాయకులకు సూచించారు. జగన్మోహన్ రెడ్డిని కలిసిన శాసనమండలి సభ్యులు నర్తు రామారావు,శ్యాం ప్రసాద్ రెడ్డి విడివిడిగా ఉద్దానం కార్మికుల సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు.వెంటనే స్పందించి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లీగల్ టీం ప్రతినిధి మనోహర్ రెడ్డికి ఈ బాధ్యతలను అప్పజెప్పారు. ఆ ఉద్యోగుల బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటే సరే సరి.. లేకుంటే వారి పక్షాన న్యాయస్థానాల ద్వారా పోరాటం చేసి ఆ 104 మంది కుటుంబాల భవిష్యత్తు కోసం లీగల్ గా న్యాయపోరాటం చేయాలని ఆదేశించారు. ఆ కార్మికులకు న్యాయం జరిగేందుకు ప్రతిపక్షంగా వైఎస్ఆర్సిపి బాధ్యతను భుజాన వేసుకుందని, ఉద్యమకారుల ఆవేదన అర్థం చేసుకోండి... సహజ వనరులు, చిత్తడి నేలలను కాపాడుకునేందుకు ఆ ప్రాంతీయులు చేస్తున్న ఉద్యమాన్ని, ఆందోళనను ఆ క్రమంలో వారిపై బనాయించిన అక్రమ కేసును ఎత్తివేసి వారి ఆవేదనను అర్థం చేసుకోవాలని ప్రభుత్వానికి శ్రీకాకుళం నియోజకవర్గంలో స్థానిక సంస్థల శాసనమండలి సభ్యులు నర్తు రామారావు కోరారు. శాసనమండలి ప్రాంగణంలో తనను కలిసిన పర్యావరణ పరిరక్షణ సమితి అధ్యక్షులు డాక్టర్ యారాడ కృష్ణమూర్తిని శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణను, శాసనమండలి చైర్మన్ మోషేన్ రాజు వద్దకు తీసుకువెళ్లి ఉద్యమకారుల డిమాండ్లను పరిష్కరించే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా థర్మల్ ఉద్యమానికి సంబంధించినటువంటి ముఖ్యమైన ఘట్టాలను డాక్టర్ వివరించారు. అతి పురాతనమైనటువంటి ప్రకృతి సంపద బేల ప్రాంతమని, దానిని కాపాడుకునేందుకు సామాన్యమైనటువంటి పౌరులు చేసిన ఆందోళన చరిత్ర అని, 15 సంవత్సరాలుగా ఇక్కడ ప్రజలు ఎన్సిసి కంపెనీకి వ్యతిరేకంగా ఆందోళనలు చేసినారని వివరించారు. జాతీయ పర్యావరణ ప్రాధికారిక సంస్థ తీర్పు ప్రకారం, శాఖాన్ సమస్త సభ్యులు చిత్తడి నేలలను పరిశీలించి పర్యావరణ వరంగా ఈ సుందరమైన బీల అత్యంత విలువైన సంపదగా గుర్తించి 2023 వ సంవత్సరంలో నోటిఫైడ్ ఏరియాగా ప్రకటించమని, ఎటువంటి నిర్మాణాలు కూడా జరపకూడదని తీర్పులో వివరించినట్లు ఆ ప్రతుల కాపీలను డాక్టర్ కృష్ణమూర్తి అందించారు. ప్రభుత్వం వద్ద పెండింగ్లో ఉన్న 329 జీవో రద్దుతోపాటు, ఐపీసీ 307 సెక్షన్లతో ఉన్న కేసును ఎత్తివేయాలని, గ్రీన్ ట్రిబ్యునల్ తీర్పును అమలు చేయాలని, ఎన్సిసి వారి భూములను నిరుపేద రైతులకు పంచాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రాన్ని అందించారు.

అంగీకార్ పై అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర-కవిటి: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అంగీకార్ పై అవగాహన కార్యక్రమం చేపడుతున్నట్లు సోషల్ డెవలప్మెంట్ స్పెషలిస్ట్ చెన్నూరు మల్లేశ్వరరావు ఒక పత్రిక ప్రకటనలో తెలియజేశారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకంలో భాగంగా 2019 నుండి2024 వరకు వివిధ దశల్లో ఆగిపోయిన నిర్మాణాలు పూర్తి చేసి అందరూ గృహప్రవేశాలు చేయాలని అన్నారు. భారతదేశంలో ఇల్లు లేని పేదవాడు ఉండకూడదని లక్ష్యంతో ఈ పథకం ప్రవేశపెట్టబడిందని తెలిపారు. పూర్తికాని ఇల్లు పూర్తి చేయాలనీ పి ఎం ఏ వై 2.0 ఇల్లులు పేదవాడు సొంత ఇంటి కోసం దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.ఈ పథకంలో యూనిట్ విలువ రూ.2,50 లక్షలు ఉందని కేంద్ర ప్రభుత్వం రూ.1.50 లక్షలు అందజేస్తుందని అలాగే రాష్ట్ర ప్రభుత్వం రూ.1 లక్ష వాటా ఇస్తుందనీ కాబట్టి పేదలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇల్లు నిర్మాణాలకు ముందుకొచ్చి పేదవాడు సొంత ఇంటి కల నెరవేర్చుకోవాలని అన్నారు.అంతేకాకుండా భారతదేశంలో విద్యుత్ వినియోగం పెరగడంతో పాటు విద్యుత్ బిల్లులు కూడా పెరుగుతున్నాయి దీంతో పేద మధ్య తరగతి వారికి భారంగా ఉందని దీన్ని గమనించిన కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి సూర్య ఘర్ ముప్తి యోజన పథకంలో ప్రారంభించిందని ఇంటికి అవి పైకప్పు మీద సోలార్ పలకలు ఏర్పాటు చేస్తే కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందని ముఖ్యంగా ఏసీలు, గ్రీజర్లు వాడకం దారులకి సోలార్ పవర్ ఎంతో ఉపయోగపడుతుందనీ ఈ పథకం కోసం బ్యాంకుల సైతం రుణాలు అందజేస్తుందని తెలిపారు. ట్రాన్స్కో అధికారులు గ్రామాల్లో పర్యటిస్తూ సోలార్ ఏర్పాటుకు సుముఖకముగా ఉన్న వారి పేర్లు నమోదు చేస్తున్నారు. బిల్లులు భారం నుంచి ఉపశమనం పొందేందుకు ప్రజలకు పిఎం సూర్య ఘర్ చక్కటి అవకాశం అని అన్నారు.ఎస్సీ, ఎస్టీ వినియోగదారులైతే ఈ పథకం ఉచితంగా లభిస్తుందని తెలిపారు. పీఎం సూర్య ఘర్ ముప్తి పథకం వలన చాలా లాభాలు ఉన్నాయనీ విద్యుత్ బిల్లు ఆదా అవుతుందనీ ఇంటి పై కప్పు చల్లగా ఉంటుందనీ వివరించారు.ఒక్కసారి పెట్టుబడితో 20 ఏళ్ల వరకు ఇంటికి అవసరమైన విద్యుత్ వినియోగించుకోవచ్చునీ వాడకానికి మించిన ఉత్పత్తి చేస్తే మిగులు విద్యుత్ డిస్కమ్ లకు విక్రయిస్తే పెట్టుబడి సొమ్ము ఐదేళ్లలో పొందవచ్చునని ఈ పథకం ద్వారా పర్యావరణాన్ని కాపాడడంలో మన భాగస్వామ్యం కావచ్చు. ఒక కిలోవాట్ సామర్థ్యంతో రూఫ్ టాప్ ఏర్పాటుకు 10 చదరపు మీటర్లు లేదా 100 అడుగుల స్థలం అవసరం అవుతుంది మనము 100యూనిట్లు ఉత్పత్తి ఏర్పాటు చేస్తే 30 వేల రూపాయలు సబ్సిడీ వస్తుంది 220వందలు యూనిట్లు ఉత్పత్తికి 60 వేలు సబ్సిడీ వస్తుంది మూడు కిలో వాట్లతో తో మనము నెలకు 340 ఉత్పత్తి చేస్తే 78 వేలు వస్తుంది నాలుగు కిలో వాట్ లతో నెలకు 460 ఉత్పత్తి చేస్తే 78,000 సబ్సిడీ వస్తుంది అయితే ఒక కిలోవాట్ కి అయ్యే ఖర్చు సబ్సిడీ 30 వేలు 1, 1,40,000 ఈ పథకము చాలా ముఖ్యమైన దీంతో పేదవారికి అధిక బిల్లుల నుంచి భారం నుంచి తగ్గించడానికి అవకాశం ఉందనీ అన్నారు.

నేడు పి4 అమలు పై శిక్షణా కార్యక్రమం

మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు

విశాలాంధ్ర - పలాస: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు పరుస్తున్న పి 4 (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్నర్ షిప్) పథకం అమలుకు సంబంధించి ప్రామాణిక ఆప రేషన్ విధానంపై బుధవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ పరిధిలో సచివాలయం కార్యదర్శులకు శిక్షణా కార్యక్రమం నిర్వహిం చబడునని కమిషనర్ నడిపేన రామారావు తెలిపారు. ఈ మేరకు ప్రాథమిక ఏర్పాట్లపై మాస్టర్ ట్రైనర్లు, ట్రైనర్ ఆఫ్ ట్రైనీలతో మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణా కార్య క్రమంలో మున్సిపల్ స్థాయిలో శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనర్లు ఈ పథకం అమలుకు ఎంపిక కాబడిన 10మంది శిక్షణ పొందిన సచివాలయం కార్య దర్శులకు పి 4 ప్రామాణిక ఆపరేషన్ విధానంపై మరింత దిశా నిర్దేశం చేయాలని కమిషనర్ తెలిపారు. పి 4 పథకం ప్రాముఖ్యతను మరియు మార్గదర్శకులు, బంగారు కుటుంబాలతో క్షేత్రస్థాయి సిబ్బందికి అవగాహన మ రియు ప్రామాణిక ఆపరేషన్ విధానంకై ఈ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ నడిపేన రామారావు తెలిపారు.

అలనాటి సాంప్రదాయాలను కొనసాగిస్తున్న ఉపాధ్యాయుడు

విశాలాంధ్ర-మందస: మండలం బిడిమి ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ముందస్తు దసరా సంబరాలు జరిగాయి. అంతరించి పోతు న్న ఈ పాఠశాల పండుగను ఉపాధ్యాయుడు సార భాస్కరరావు గ్రామస్తుల సహకారంతో అల నాటి సంప్రదాయాన్ని మళ్లీ ఈతరం విద్యార్థుల కు పరిచయం చేస్తున్నారు.రంగు రంగుల బాణాలతో తంగేడు పూలతో దసరా పాటలతో బిడిమి గ్రా మంలో దసరా ముందే వచ్చిందని.. గత ఐదు సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నానని భాస్కర రావు తెలిపారు. పాఠశాలకు సెలవులు అయినప్పటికీ గత రెండు రోజులుగా పాఠశాల నిర్వహిస్తూ విద్యార్థులకు దసరా పాటలు నేర్పించడం మ రియు దసరా సెలవుల్లో విద్యార్థులు ఖాళీగా ఉండకుండా హోంవర్కులు ఇవ్వడం జరిగిందని తెలిపారు.బిడిమి గ్రామంలో ధనుస్సులతో విద్యార్థుల చేసిన సందడిని చూసి తల్లిదండ్రులు, గ్రామస్తులు వారి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ విద్యార్థులతో కలిసి దసరా పాటలు పాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జుత్తు కూర్మారావు, జుత్తు అమ్మి నాయుడు, రత్నాల భీమా రావు మరియు గ్రామ కమిటీ సభ్యులు యువకులు మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఉద్దాన గ్రామమైన బిడిమిలోఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు సార. భాస్కరరావును గ్రామస్తులు అభినందించారు.

కార్మిక చట్ట సవరణ బిల్లును వెనక్కు తీసుకోవాలి

విశాలాంధ్ర-టెక్కలి: రాష్ట్ర ప్రభుత్వం పనికాలాన్ని 10 గంటలకు పెంచడాన్ని వ్యతిరేకిస్తూ కార్మికులు ఉద్యమించాలని, కార్మిక చట్ట సవరణ బిల్లును వెనక్కు తీసుకోవాలని సిఐటియు జిల్లా నాయకులు హెచ్. ఈశ్వరరావు పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని టెక్కలి సిఐటియు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. జిల్లా సిఐటియు 12వ మహాసభలు అక్టోబర్ 4,5 తేదీల్లో సోంపేటలో మహాసభలను జయప్రదం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధిం చుకున్న ఎనిమిది గంటల పని దినాన్నే అమలు జరపాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఫ్యాక్టరీ లు, షాపులు, సంస్థల్లో కార్మిక చట్టాలను మార్చి 8గంటల పనిదినాన్ని 10 గంటలకు పెంపుదల చేస్తూ అసెంబ్లీలో తెలుగు దేశం,జనసేన, బిజెపి ఎమ్మెల్యేలు ఆమోదించారని తెలిపారు. కార్మిక వ్యతిరేక చర్య లను సిఐటియు ఖండించారు. వైసిపి అసెంబ్లీకు వెల్లకుండా బాధ్యతా రహితంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. పాలకులు విధానాలను కార్మికులంతా అర్థం చేసుకొని పోరాటాలలో కలసిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు నాయకులు నంబూరు షణ్ముఖరావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కొల్లి యల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలు శిరి ధాన్యాలు

ఐసిడిఎస్ సిడిపిఓ వంశీ ప్రియ

విశాలాంధ్ర-జలుమూరు: ఎనిమిదవవ రాష్ట్రీయ పోషణ మాస ఉత్సవాలలో భాగంగా మంగళవారం జలుమూరు మండలం దరివాడ పంచాయతీ గరివాడ అంగన్వాడి కేంద్రాలలో పోషణ మాస ఉత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సారవకోట ప్రాజెక్ట్ అధికారిని సిహెచ్ వంశీ ప్రియ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని ఆరోగ్యమైన ఆహార పదార్థాలు వినియోగించినందువలన అనారోగ్యాలు దూర అన్నారు చిరు ధాన్యాలు తినడం వలన ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని వివరించారు రాగులు, జొన్నలు, సజ్జలు ఊదలు వినియోగిస్తే మంచి ఆహారవంతులుగా ఉంటామని అన్నారు ప్రతిరోజు ఆహార పదార్థాలు తయారు చేసుకుని వాటిని వినియోగిస్తే భవిష్యత్తు తరాల వారికి బంగారు బాటగా మిగులుతుందని ఆమె అన్నారు పిల్లలు బాలింతలు గర్భవంతులు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు చిరుధాన్యాలతో స్నాక్స్ తయారుచేసి పిల్లలకు పంచాలని పిల్లలకు బయట వస్తువులు ఇవ్వరాదని దాని వలన మరిన్ని అనర్థాలు వస్తాయని హామీ వివరించారు అంగనవాడి కేంద్రల ఆవరణ పరిధిలో పచ్చని మొక్కలు నాటాలని సామర్థ వంతమైన మంచి నీరు అందించాలని సిబ్బందిని సూచించారు ఆమెతో పాటు పర్యవేక్షణ అధికారి సీతారత్నం ఆయాలు అంగన్వాడీ కార్యకర్తలు పలువురు పెద్దలు బాలింతలు గర్భిణీలు పాల్గొన్నారు.

వాయుగుండం ప్రభావం.. యంత్రాంగం అప్రమత్తం

- జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర -శ్రీకాకుళం: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా బలపడుతుండటంతో రానున్న నాలుగు రోజులు జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ హెచ్చరించారు. ఈ మేరకు జిల్లా యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉండాలని ఆయన ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో వివిధ శాఖల అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ ఈ సూచనలు చేశారు. ఈనెల 26వ తేదీ నాటికి అల్పపీడనం వాయుగుండంగా బలపడి, అదే రోజు దక్షిణ ఒడిస్సా - ఉత్తరాంధ్ర తీరం దాటుతుందని అంచనా వేస్తున్నారని, తీరం వెంబడి గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని, మత్స్యకారులు వేటకు వెళ్లకుండా అప్రమత్తంగా ఉండాలని సూచిం చారు. వర్షాల కారణంగా ముఖ్యంగా, ప్రాణ, ఆస్తి నష్టాలు జరగకుండా అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ప్రతీ మండలంలో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేస్తున్నామని, కలెక్టరేట్‌లో 08942-240557 నెంబరుతో కంట్రోల్ రూమ్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ రోడ్లకు నష్టం జరిగితే వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలు వాగులు, సాగునీటి కాలువలు, చెరువులు వద్దకు వెళ్లకుండా చూడాలని, మట్టి గోడల ఇళ్లలో ఉన్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. ఈ సమావేశంలో కలెక్టర్ వివిధ ప్రభుత్వ శాఖల పనితీరును, ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై వచ్చిన ప్రజాభిప్రాయ సర్వే నివేదికలను కూడా సమీక్షించారు. ఇందులో రేషన్ పంపిణీ, దీపం పథకం, పంచాయతీ సేవలు, ఏపీఎస్ఆర్టీసీ బస్సు సర్వీసులపై ప్రజల సంతృప్తి స్థాయిని అడిగి తెలుసుకున్నారు. అలాగే, పిజిఆర్ఎస్ పెండింగ్ ఫిర్యాదులు, కోర్టు కేసుల పరిష్కార స్థితిని, వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నివారణకు తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. అంతేకాకుండా పంచాయతీలు, పారిశుద్ధ్యం, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, రెవెన్యూ శాఖకు సంబంధించిన వివిధ అంశాలైన ఇంటి స్థలాల పంపిణీ వంటి వాటిపై కూడా సమీక్ష నిర్వహించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వరరావు, ప్రత్యేక ఉప కలెక్టర్ పద్మావతి, ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ వీర్రాజుకు రజక కార్పొరేషన్ డైరెక్టర్ అభినందనలు

విశాలాంధ్ర-రణస్థలం: రాష్ట్ర రాజధాని అమరావతిలో ప్రస్తుతం జరుగుతున్న శాసన మండలి సభలో రాష్ట్రంలో ఉన్న రజకులు ఎదుర్కొంటున్న పరిస్థితులు సమస్యలు స్థితిగతులపై సభలో వివరిస్తూ రజకులకు ఎస్సీ హోదా కల్పించే విధంగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని ఇప్పటికే 18 రాష్ట్రా లు 4 కేంద్ర పాలిత ప్రాంతాలు ఎస్సీ రిజర్వేషన్ పొందుతున్నారని బిజెపి ఎమ్మెల్సీ సోము వీర్రాజు వివరించడం పట్ల ఎమ్మెల్సీ వీర్రాజుకు రాష్ట్ర రజక సంఘాల తరఫున అభినందనలు తోపాటు ధన్యవాదాలు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు మనసు తో ఆలోచించి సామాజికంగా రాజకీయంగా ఆర్థికంగా వెనకబడి ఉన్న రజక కులానికి ఎ స్సీ స్టేటస్ అవసరం ఉంటుందని ఆ దిశగా ప్రభుత్వ పెద్దలు తగు చర్యలు తీసుకో వాలని రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ గురజాపు రాము మంగళ వారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.

నిరుద్యోగుల సమస్యల పరిష్కారంలో కూటమి ప్రభుత్వం విఫలం

- ఖాళీ పోస్టులపై ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలి
- నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి ఇవ్వాలి
- జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి
- ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాసరావు, సంతోష్

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగ యువకుల సమస్యలను పరిష్కారం చేసి, ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు ఉద్యోగ కల్పన, నిరుద్యోగ సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొత్స సంతోష్, కొన్న శ్రీనివాస్‌లు అన్నారు. అఖిలభారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువ గళం పాదయాత్ర చేస్తున్న సందర్భంగా నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి ఇంత వరకు జాబ్ క్యాలెండర్ విడుదల చేసే పరిస్థితి లేదన్నారు. నిరుద్యోగుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ఆనాడు నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి రూ. 3వేలు ఇస్తామని నమ్మ బలికి ఇంతవరకు నిరుద్యోగ భృతి ఇవ్వకపోవడం నిరుద్యోగులను మోసం చేయడమే అన్నారు. ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీచేసి రాష్ట్రంలో నిరుద్యోగమే లేకుండా చేస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వ నాయకులు ఎన్ని ఉద్యోగాలు భర్తీ చేశారో యువతకు చెప్పాలన్నారు. ప్రభుత్వ విద్యాలయాల్లో ప్రొఫెసర్, లెక్చరర్, టీచింగ్, నాన్ టీచింగ్ మరియు లైబ్రరీలో ఖాళీగా ఉన్న పోస్టులను ప్రభుత్వం భర్తీ చేయకపోవడం బాధాకర మని, గత ప్రభుత్వంలో ఉన్న వాలంటీర్ వ్యవస్థను కొనసాగిస్తామని చెప్పిన ఇప్పటి ప్రభుత్వం వెంటనే వాలంటీర్లను విధులు లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం హయాంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ లో పనిచేసిన ఔట్సోర్సింగ్ కార్మికులు రోడ్డు మీద పడ్డారని వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుని, కార్మికులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నిలబెట్టుకోని వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి నిరుద్యోగ యువత సమస్యల పరిష్కారం చేయాలని, నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని లేనియెడల ఏఐవైఎఫ్ ఆధ్వర్యం లో భవిష్యత్తులో ఉద్యమ కార్యాచరణ చేసి నిరుద్యోగ యువత పక్షాన పోరాటం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సీ హెచ్. రవి, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎన్. సాంబశివరాజు, ఏఐవైఎఫ్ నాయకులు హేమంత్, రామోజీ, కిషోర్, పెద్ద ఎత్తున నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

అత్యంత వైభవంగా ప్రారంభమైన శ్రీ కొత్తమ్మ తల్లి శతాబ్ది ఉత్సవాలు

మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు , కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు లకు పూర్ణ కుంభంతో ఘన స్వాగతం

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గం కోటబొమ్మాళి శ్రీ కొత్తమ్మ తల్లి ఉత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి.మూడు రోజుల పాటు ఈ వేడుకలు జరగ నున్నాయి. శతాబ్ది ఉత్సవాలు ఉత్సవాలను లాంచనంగా ప్రారం భించిన రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చె న్నాయుడు , కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు . తొలుత రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చె న్నాయుడుకు, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుకు పీ.ఎ.సీ.ఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివర ప్రసాద్, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్ మెంట్ ఓ.ఎస్.డి కింజరాపు ప్రభాకర్‌కు పూర్ణ కుంభంతో ఘనస్వాగతం పలికిన ఆలయ అధికారులు, అర్చకులు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి కేంద్ర, రాష్ట్ర మంత్రు లు పట్టు వస్త్రాలు సమర్పించారు. జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ మహేశ్వర్ రెడ్డి, ఆర్డీవో కృష్ణమూర్తి, దేవాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

కామ్రేడ్ పైలా చంద్రమ్మ 5వ వర్ధంతి సభను విజయవంతం చేద్దాం

విశాలాంధ్ర-మందస: శ్రీకాకుళ సాయుధ పోరాట యోధురాలు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి, అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కామ్రేడ్ పైలా చంద్రమ్మ 5వ వర్ధంతిని ఈ నెల 25న కాశీబుగ్గ పీకేఆర్ కళ్యాణ మండపంలో ఉదయం 10గంటలకు జరగనున్న స్మారక సభను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. ఈ మేరకు మంగళవారం మందస మండలంలో కొండ ల్లోగాం, కుసుమాల, బంషిగామ్, కుదు మాసాయి, భలేగాము గ్రామాలలో. ఏఐ కె ఎమ్ ఎస్ జిల్లా నాయకులు రాపాక మాధవ రావు ఐఎఫ్‌టి యు జిల్లా నాయకులు బర్ల గోపిలు ప్రచార కార్యక్రమం నిర్వహించా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామ్రేడ్ పైలా చంద్రమ్మ 2020 సెప్టెంబరు 23న అనారోగ్యంతో కరోనాకు గురై అమ రత్వం చెందారని వారు తెలిపారు. బాలల సంఘము నుండి మొదలుకొని ఆరు దశాబ్దాల పైబడిన కాలం విరామం లేకుండా పోరాడిన యోధురాలు చంద్రమ్మని తెలిపారు. 13 సంవత్సరాల జైలు జీవితాన్ని చంద్రమ్మ అనుభవించారనీ విప్లవమే ఆశగా శ్వాసగా జీవించారని అన్నారు. కామ్రేడ్ చంద్రమ్మ చివరి వరకూ ప్రజల కోసం పని చేశారని తెలిపారు. శ్రీకాకుళంలో ఉద్యమాలు స్తబ్దతకు గురైన తర్వాత పోరాటాలు గోదావరి లోయకి విస్తరించాయనీ దేశవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో భారత విప్లవోద్యమం కొనసాగుతుందని విప్లవోద్యమంలో అమరులైన అమరులను స్మరించుకోవడం అంటే వారి ఆశయ సాధనకు రంకితమ వ్వడమేనని అన్నారు. కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ ప్రజా వ్యతిరేక విధానాలు కొనసాగుతు న్నాయనీ ఈ విధానాలకు వ్యతిరేకంగా చంద్రమ్మ లాంటి అమరుల పోరాట స్ఫూర్తితో ప్రతిఘటనా పోరాటాలు సాగాలన్నారు. అందుకు చంద్రమ్మ స్మారక సభ ఎంతగానో దోహదపడుతుందని, ఈ సభను జయప్రదం చేయవలసిందిగా ప్రజలను కోరారు. ఈ కార్యక్రమం ఐఎఫ్టీయు జిల్లా నాయకులు బర్ల గోపి ఎస్ ధనుంజయ్ ఎస్ పుల్లయ్య లక్ష్మీ రామారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి మాసం జిల్లా వజ్రోత్సవం

- ఏపీయూడబ్ల్యూజే తీర్మానం

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: జిల్లా వజ్రోత్సవాలను అధికారులు, పాలకులు నిరుత్సాహంగా జరిపారని ఏపీయూడబ్ల్యూజే జిల్లా శాఖ అసంతృప్తిని వ్యక్తం చేసింది. యూనియన్ ఆధ్వర్యంలో ప్రతి నెల నియోజకవర్గస్థాయిలో వచ్చే ఆగస్టు 15 వరకు వజ్రోత్సవాల కార్యక్రమాలను నిర్వహించేందుకు నిర్ణయించింది. మంగళవారం స్థానిక గరిమెళ్ళ ప్రెస్‌క్లబ్‌లో ఏపీయూడబ్ల్యూజే జిల్లా కార్యవర్గ సమావేశా న్ని జిల్లా అధ్యక్షులు సీ హెచ్ జగదీష్ అధ్యక్షతన నిర్వహిం చారు. ముఖ్య అతిథిగా హాజరైన ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లి ధర్మారావు మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా ఆవిర్భవిం చి గత ఆగస్టు 15 నాటికి 75 ఏళ్లు పూర్తి చేసుకుందని ఈ విషయం అధికారుల దృష్టికి యూనియన్ తీసుకువెళ్లిన తర్వాత మూడు రోజులు తూతూ మంత్రంగా నిర్వహించిందని విమర్శిం చారు. మన జిల్లా కీర్తి, మన జిల్లా అభివృద్ధికి పాటుపడిన మహాను భావులు, మన జిల్లా కీర్తిని ప్రపంచ దేశాలకు తెలియజేసిన మహాను భావులు చరిత్ర ను భావితరాలకు తెలియాలని, ఆ ఉద్దేశంతో ప్రతి నెల యూనియన్ ఆధ్వర్యంలో వజ్రోత్సవ కార్యక్రమాలు నిర్వహిం చాలని పిలుపుని చ్చారు. యూని యన్ మరింత బలోపేతానికి ప్రతి ఒక్క సభ్యుడు కృషి చేయాలని, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కార్యాచరణ సిద్ధం చేసి, సమస్యల పరిష్కారానికి పాటుపడాలన్నారు. జర్నలిస్టుల సంక్షేమం ఏపీ యూడబ్ల్యూజే తోనే సాధ్యం అని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఏపీ యూ డబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బెండి నర్సింగరావు, యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొంచాడ రవి శంకర్, కె . చిన్నారావు, ఐ జేయు జాతీయ కౌన్సిల్ సభ్యులు డి . మహరణ,యూనియన్ జిల్లా కార్యదర్శి సనపల రమేష్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు , పైడి బాలకృష్ణ, ఎమ్. వాసుదేవరావు, గరిమెళ్ళ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ఎన్. ఈశ్వర రావు, నవ చైతన్య, కోశాధికారి చౌదరి సత్యనారాయణ, సామ్నా నాయకులు ఎంవి మల్లేశ్వరరావు, నరసన్నపేట ప్రెస్ క్లబ్ ప్రతినిధి జయవర్ధన్, టెక్కలి ప్రెస్ క్లబ్ ప్రతినిధి కూన రమేష్, జిల్లా నలుమూలల నుండి పలు ప్రెస్ క్లబ్ ప్రతినిధులు, యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పిడుగు పడి మహిళ మృతి

విశాలాంధ్ర -కవిటి: కవిటి మండలం ఆర్.కరాపాడు గ్రామంలోని పొలాల్లో పిడుగు పడి మహిళ మృతి చెందినది పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం కం చిలి మండలం జాడుపూడి గ్రామానికి చెందిన రెయ్యి ఊర్వశి (39), మరో ఇద్దరు మహిళలు పిలక హేమ, పిలక పుణ్య వతిలతో కలసి పొలంలో కలుపు తీస్తుం డగా మధ్యాహ్నం 2 గంటల సమయంలో పిడుగు పడడంతో ఊ ర్వశి మృతి చెందినది మరో ఇద్దరు మహిళలు చిన్న చిన్న గాయలతో బయట పడ్డారు. మృతదేహాన్ని పోస్టుమర్టర్ నిమిత్తం సోంపేట సామాజిక ఆసుపత్రికి తరలించారు. గాయాలయిన మహిళలో అక్కడే చికిత్స పొందు తున్నారు. మృతి చెందిన ఊర్వశికి భర్త ఉన్నా రని టెక్కలిలో వలస కూలీగా పని చేస్తున్నట్లు తెలిపారు. కవిటి హెడ్ కానిస్టేబుల్ ఆర్.దుర్గారాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉర్జాంలో పిడుగు పడి మహిళ మృతి

విశాలాంధ్ర - పోలాకి : పోలాకి మండలంలో ఉర్జాం గ్రామానికి చెందిన కనితి పద్మావతి (45) మంగళ వారం పిడుగుపాటుకు గురై మృతి చెందారు. వ్యవసాయ పొలంలో గాబు తీస్తుండగా ఒక్కసారిగా ఉరుములు మెరుపులతో పిడుగుపాటుకు గురై మృతి చెందినట్లు భర్త కృష్ణారావు తెలిపారు. మృతురాలికి ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు. విషయం తెలుసుకున్న కొడుకు తల్లిని పట్టుకుని గుండెలు బాదుకొని ఏడు స్తుంటే ఆ కుటుం బాన్ని ఓదార్చలేక అక్కడికి వచ్చిన వారు కన్నీరు పెట్టు కున్నారు. గ్రామస్తులు బంధువులు జరిగిన సంఘటన చూసి కన్నీరు పర్వమయ్యారు.

9 కిలోల గంజాయి స్వాధీనం - నిందితురాల అరెస్ట్

విశాలాంధ్ర-పలాస: పలాస రైల్వే స్టేషన్ నుంచి రైలు ద్వారా తమిళనాడు ప్రాంతానికి గంజాయిని అక్రమంగా తరలించేందుకు ప్రయత్నించిన గజపతి జిల్లా, మరభ గ్రామానికి చెందిన కిరణ్ ఆనంద అనే నింధితురాలును అరెస్ట్ చేసి ఆమె వద్ద నుంచి 9.8 కిలోల గంజాయిని స్వాదీనం చేసుకొని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచామని కాశీబుగ్గ సి.ఐ. వి.సూర్య నారాయణ తెలిపారు.

భూమి కేటాయింపు నిబంధనలకు విరుద్ధం

వెంటనే రద్దు చేయాలని సీపీఐ నేతల డిమాండ్

విశాలాంధ్ర -సోంపేట, కంచిలి మేజర్ పంచాయతీ బల్యాపుట్టుగలో సర్వే నెంబర్ 297/3లో గతంలో కొందరు వ్యక్తులకు ఇచ్చిన అసైన్మెంట్ భూములను వెం టనే రద్దు పర్చాలని సీపీఐ సీనియర్ నాయకులు చాపర సుందర్‌లాల్ డిమాండ్ చేశా రు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సాలిన నారాయణస్వామి, పి. అరేలమ్మ, జన్ని సో మేష్, ఐనింటి లోకనాథం తదితరులతో కలిసి మంగళవారం బల్యా పుట్టుగలో అసైన్‌మెంట్ భూములను పరిశీలించారు. 2004 సంవత్సరంలో జాతీయ రహదారికి ఆను కుని ఉన్న విలువైన ఈ భూము లను ఇప్పిలి హేమంత్‌కుమార్, బా గ మోహనరావు, రంగయ్యలకు నిబంధనలకు విరుద్ధంగా పంపిణీ చేశారని ఆరోపించారు. గతంలో టెక్కలి ఆర్‌డిఓ దీనిపై విచారణ జరిపి సదరు భూకేటాయింపులు నిబంధనలకు విరుద్ధమని జిల్లా కలెక్టర్ వారికి నివేదిక సమర్పించినట్లు సుందర్‌లాల్ పేర్కొన్నారు. ఈ స్థలాన్ని కంచిలి పంచాయతీలో గల నిరుపేదలకు పంపిణీ చేయాలని కోరారు.

పూజలందుకుంటున్న కాత్యాయని అమ్మవారు

విశాలాంధ్ర-నందిగాం: మండలంలోని నందిగాం, నర్సిపురం, కాపుతెంబూరు గ్రామాల్లో భక్తులు ఏర్పాటు చేసిన ప్రత్యేక మండపాలలో దేవి శంన్నవరాత్రి ఉత్సవాల వేడుకగా కొనసాగుతున్నాయి. అమ్మ వారు మంగళవారం గాయత్రీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.

శాస్త్రులు పేటలో స్వస్థనారి స్వసక్తి పరివార్ అభియాన్

విశాలాంధ్ర -హిర మండలం: స్వస్థనారి స్వసక్తి పరివార్ అబియాన్ కార్యక్రమం గులుమూరు సచి వాలయం శాస్త్రుల పేట గ్రామంలో మంగళవారం చొర్లంగి పిహెచ్‌సి వైద్యాధికారి డా.పి.సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గర్భిణులు, బాలింతలకు వైద్య పరీక్షలు నిర్వహిం చి వైద్య సలహాలు సూచనలు చేశారు. కౌమర దశ ఆడపిల్లలకు మగ పిల్లలకు డాక్టర్ పీ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలోవైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు అందజేశారు. పోషకాహారం గురించి పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత గురించి హెల్త్ ఎడ్యుకేషన్ తెలియజేశారు. ఈ కార్యక్రమం డాక్టర్ సంతోష్ కుమా ర్ పిహెచ్సి చొర్లంగి ఎంఓతో పాటు ఆరోగ్య పర్యవేక్షకులు కే ధర్మారావు, ఎంఎల్‌హెచ్‌పిలు, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

ఒక్క కథనంతో కాలువ నిర్మాణ పనులు చేపట్టారు

విశాలాంధ్ర కథనానికి స్పందన

విశాలాంధ్ర-కవిటి: సోమ వారం విశాలాంధ్ర దినపత్రికలో ఇది దాటి ఇళ్లకు చేనేదెలా..?అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి సంబంధిత కాంట్రాక్టర్ కవిటి గ్రామంలోని ప్రభుత్వ ఆసుపత్రి వీధిలో కాలువ నిర్మాణ పనులు మంగళవారం ప్రారంభించారు. దీంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. మూడు నెలలుగా ఆగిన కాలువ నిర్మాణ పనులకు విశాలాంధ్ర కథనంతో మోక్షం కలిగిందని హర్షం వ్యక్తం చేశారు.

ఎనర్జీన్ బిల్లులను చెల్లించండి : ఎమ్మెల్యే గౌతు శిరీష

విశాలాంధ్ర-పలాస: పలాస నియోజ కవర్గంలో పెండింగ్‌లో ఉన్న ఎనర్జీన్ బిల్లుల బకాయిలు ఉన్నాయని వాటిని తక్షణమే చెల్లించే విదంగా చర్యలు చేపట్టాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష కోరారు. ఈ మేరకు మంగళవారం తాడేపల్లిలో పంచాయితీ రాజ్ కమీషనర్ క్రిష్ణతేజకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎనర్జీన్ బిల్లులు గతంలో బకా యిలు ఉండడం వల్ల వజ్రపు కొత్తూరు ఎంపిడిఓ కార్యాలయ భవ నం అంసపూర్తిగా నిలిచిపోయందని త్వరతగతిన బిల్లులు మంజూరు చేస్తే అటువంటి ప్రభుత్వ కార్యాలయాలకు మోక్షంకలుగుతుందని ఆమె కమీషనర్‌కు వివరించారు.